## ప్రశాంతంగా పోలింగ్

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలంలోని 62 పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. కే.కోటపాడు మండలంలో 49135 ఓటర్లు ఉండగా పురుషులు 24,003, మహిళలు 25132 మంది ఉన్నారు. గొల్లలపాలెం, గొట్లం, పెంద్రంగి గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో ఓటింగ్ కాస్తా మందకొడిగా జరిగింది. క్యూలైన్లలో ఉన్న ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. ఉదయం ఏడు గంటలకే మహిళలు యువకులు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలి వెల్లారు. అనకాపల్లి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ మాడుగుల టీడీపీ, వైసీపీ అభ్యర్థులు బండారు సత్యనారాయణమూర్తి, అనురాధలు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు.

# ఓటేసిన ప్రముఖులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్లో అనకాపల్లిలో సోమవారం ప్రముఖులు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. మాజీ ఎంపీ బీసెట్టి సత్యవతి తన కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలో 202 పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. అలాగే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీమంత్రి కొణతాల రామకృష్ణ ఎల్లపు వీధి ఎలిమెంటరీ స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ 221లో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐ.ఆర్ గంగాధర్ కుటుంబ సభ్యులతో కలిసి గాంధీనగర్‌లో గల జీఎంసి స్కూల్లో ఏర్పాటు చేసిన 156 పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తన సతీమణితో కలిసి కడప జిల్లా జమ్మలమడుగులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ దాడి భోగ లింగం వీధిలో గల 217 పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి నాయకులు దాడి రత్నాకర్ తన సతీమణితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తన సతీమణితో కలిసి మునగపాకలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి నాయకులు దాడి జైవీర్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసీపీ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు దంపతులు, డిఎంఎస్ సభ్యులు రేబాక మధు, వ్యాపారవేత్త తాటికొండ జీవన్, వైద్యులు నవీన్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటర్లు మారారు, అధికారులే మారలేదు

- తుంగలో తొక్కిన ఈ.సి. నిబంధనలు
- ఎన్నికల కేంద్రాల్లో అరకొర వసతులతో 'మమ'

విశాలాంధ్ర - చోడవరం: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద సోమవారం ఉదయం 7 గంటలు నుండి బారులు తీరారు. ఈ.సి.(భారత ఎన్నికల సంఘం) నిర్దేశించిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ, పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లు వాడకం, ఓటర్లు క్యూ లైన్లలో రాజకీయ నేతల ప్రచారం, ప్రలోభాలు తదితర విషయాల్లో రిటర్నింగ్ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఓటర్లను చైతన్యవంతం చేసిన అధికారులు వారి థియరీలో మాత్రం ఏ మార్పు లేదని ఓటర్లు ఆరోపిస్తున్నారు. ముసలి ముదుగ ఓటర్లు ఆరుబయట ఎండలో నిలబడినా, వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కనీసం తాగడానికి మంచి నీళ్ళ సౌకర్యం కూడా కల్పించ లేకపోయారని ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్న వారు చెబుతున్నారు. ఎన్నికల ఖర్చులు చేంతాడు అంత రాసుకునే అధికారులు, ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి వసతులు, కనీస సౌకర్యాలు కల్పించడంలో వెనుకబాటుపై మహిళా, ప్రజా సంఘాలు ఆగ్రహం చెందుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## పటిష్ట ఏర్పాట్ల మధ్య ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు ఉదయం ఎండ ఉక్కపోతతో నానా ఇబ్బందులు పడుతూనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శిరిజాం గ్రామంలో ఈవీఎం మిషన్లు నెమ్మదించడంతో రాత్రి ఏడు గంటలు దాటిన ప్పటికీ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. సాయంత్రం భారీ వర్షం కురవడంతో పోలింగ్ బూత్ వద్ద నానా ఇబ్బందులు పడ్డారు.

యస్.రాయవరం: మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని సోమవారం ఉదయం నుంచి ఓటర్ల పోలింగ్ కేంద్రాల వద్దకు బారులు తీరారు. పేటసూదిపురం గ్రామంలో ఈవిఎం పనిచేయకపోవడం పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. మొదటి నుంచి మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. కొత్త రేవుపోలవరం పోలింగ్ కేంద్రం వద్ద వైసీపీ, టిడిపి కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని చెదరకొట్టారు. సర్పంచ్, మాజీ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును అడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్ పరిశీలించారు. తిమ్మాపురం గ్రామం లోని పాయకరావుపేట వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## దుప్పుతూరులో ఓటు వేసిన దొరస్వామి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మండలంలో దుప్పుతూరు గ్రామంలో ఓటు వేశారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు చాలా కీలకమైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మంచి ప్రజానాయకులను ఎన్నుకొని రాష్ట్ర, దేశ అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్లుతో ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర - నక్కపల్లి: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. అధికారులు, పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమై ఏర్పాట్లుచేయడం వల్లన కొన్ని గ్రామాల్లో చిన్నచిన్న తగాదాల మినహా మిగిలిన చోట్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ఆర్వో కె.గీతాంజలి ఆయా గ్రామాల్లో పోలింగ్ సిబ్బంది సమయానికి పోలింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఓటరు క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈవిఎం ఓటింగ్ కావడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రక్రియ జరగడంతో ఓటరు క్యూలైన్లలో 2,3 గంటలు నిరీక్షించవల్సి వచ్చింది. మహిళలు తలపై

### ఉదయం నుంచే ఊపందుకున్న పోలింగ్
### పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు

చెంగులు కప్పుకుని ఎండలో అవస్థలు పడ్డారు. ఈ మేరకు తేదాపా, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత కొన్ని గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నక్కపల్లి పోలింగ్ కేంద్రం వద్ద ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలో ముందస్తు చర్యల్లో భాగంగా మెడికల్ సిబ్బంది మందులు, ఓఆర్ఎస్ ఏర్పాటు చేసారు. సిఐ అంబటి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో పర్యటించి పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. కొన్ని చోట్ల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు కనీస సౌకర్యాలు లేక ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. గ్రామాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడు ఆర్వో కె.గీతాంజలి, ఏఆర్వో శ్రీకాంత్, సూర్యనారాయణ, జానకి పర్యవేక్షించారు. నక్కపల్లి పోలింగ్ కేంద్రంలో విన్నూతంగా ఏర్పాటు చేసిన గ్రీన్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసారు.

## ప్రశాంతంగా పోలింగ్

### అదుపుతప్పిన పోలీస్ కంట్రోలింగ్ ఇబ్బంది పడ్డ ఓటర్లు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో పోలింగ్ ప్రసాదంగా జరిగింది. వృద్ధులు, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. ఉదయం నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ అవేవీ లెక్కచేయకుండా ఉదయం ఏడు గంటల నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా గంటల కొద్ది క్యూ లైన్లో నుంచుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో పార్టీ కార్యకర్తలు వృద్ధులను దగ్గరుండి పోలింగ్ బూత్‌కు తరలించిన సంఘటనలు చూసాం. అందుకు భిన్నంగా ప్రస్తుతం వృద్ధుల కుటుంబ సభ్యులే స్వయంగా వారిని పోలింగ్ బూతులకు తీసుకురావడం ఓటు వేయించడం విశేషం. జిల్లాలోని ఎస్ రాయవరం మండలం రేవు పోలవరంలో టిడిపి కార్యకర్తల హడావుడి అనకాపల్లి పట్టణంలో ఈవీఎంలు మురాయింపు, కొన్నిచోట్ల పోలింగ్ బూతులలో సదుపాయ లేకపోవడంపై ఓటర్లు నిరసన వ్యక్తం చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా పోలీస్ కంట్రోలింగ్ అదుపుతప్పింది. పోలింగ్ బూతులు వద్ద అసలు పోలీసులు ఉన్నారా... అనే అనుమానం కూడా చాలామంది వ్యక్తం చేశారు. ఓటర్లు భారీ స్థాయిలో తరలివచ్చి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా సాగింది. సాయంత్రం ఆరు గంటల తర్వాత కూడా పోలింగ్ బూత్ లో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అధికారులు అవకాశం కల్పించారు.

## ఎన్నికలను పరిశీలించిన వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలో జరుగుతున్న ఎన్నికలను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు పరిశీలించారు. పలు గ్రామాల్లో తిరుగుతూ పోలింగ్ బూతుల్లో ఓటర్లు ఓట్లు వేసే విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ బూతుల్లో ఎటువంటి సమస్యలు ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ సక్రమంగా జరుగుతున్నది లేనిది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనిశెట్టి బాబూరావు, దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, దోమాడ సుందరం, సలికే అచ్చిరాజు, జొన్నకూటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను పరిశీలించిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలో జరుగుతున్న ఎన్నికలను కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత పరిశీలించారు. పలు గ్రామాల్లో తిరుగుతూ పోలింగ్ బూతుల్లో ఓటర్లు ఓట్లు వేసే విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ బూతుల్లో ఎటువంటి సమస్యలు ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ సక్రమంగా జరుగుతున్నది లేనిది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## మొరాయించిన ఈవీఎంలు

### గంటల తరబడి క్యూలో నిల్చున్న ఓటర్లు తగ్గిన పోలింగ్ శాతం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు. మండలంలోని పలు పోలింగ్ బూత్ ల్లో ఈవీఎంలు మొరాయించాయి. పోలింగ్ సిబ్బంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయటంలో ఆలస్యం కావడంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. పాల్తేరు, వెంకటనగరం తదితర గ్రామాల్లో ఈవీఎంలు సక్రమంగా పనిచేయడంతో పోలింగ్ ఆలస్యంగా జరిగింది. నియోజకవర్గంలో గతంతో పోల్చుకుంటే పోలింగ్ శాతం తక్కువగా ఉంది. మండుతున్న ఎండలకు భయపడి ఓటర్లు ఓటు వేసేందుకు బయటకు రాలేదు. పోలింగ్ కేంద్రాల వద్ద కూడా సరైన సదుపాయాలు లేవు. ఉదయం 9 గంటలకు 6.91 శాతం పోలింగ్ జరగ్గా, 11 గంటలకు 11.61 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 32.22 శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం ఐదు గంటల సమయానికి 56.79oo% మాత్రమే పోలింగ్ జరిగింది. ఐదు గంటలు దాటిన తర్వాత కూడా పలు పోలింగ్ బూతుల్లో ఓటర్లు బారులు తీరి ఉన్నారు.

# నక్కపల్లిలో పోలింగ్ దృశ్యాలు

# వైభవోపేతంగా భగవద్రామానుజుల జయంతి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి బేడా మండపంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం భగవద్రామానుజుల వారి తిరునక్షత్రం, శ్రీరామానుజ జయంతి వైభవంగా జరిగింది. ఆలయంలో వైదిక పెద్దలు హంస మూలలో ఉన్న రానుజుల విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిదప వైదిక పెద్దలు మాట్లాడుతూ విశిష్టాద్వైత మతాన్ని, శ్రీ వైష్ణవ సంప్రదాయాన్ని స్థాపించారు. జీవాత్మ పరమాత్మ నుంచి వేరు కానప్పటికి ఇద్దరికి కొంత వ్యత్యాసం ఉన్నది అంటూ చెప్తుంది విశిష్టాద్వైతం. కర్మసిద్ధాంతం, బ్రహ్మసూత్రాలు, భగవద్గీతలను ప్రస్థానత్రయం అంటారని అన్నారు. ప్రబలంగా కొనసాగు తున్న, బౌద్ధ, జైన, శైవ, వైష్ణవ సాంప్రదాయాలన్నీ అనాదిగా వస్తున్న వైదిక మతాన్ని అనుసరించి వచ్చినవేననీ, ఈ మతాలు దేవుడిని కొలవటానికి వచ్చిన వేర్వేరు మార్గాలే కానీ, వైదిక మతానికి బదులుగా పాటించ వలసినవి కాదని నిరూపించి లోకానికి చాటారు. 16 ఏళ్ళ వయసుకే సమస్త శాస్త్రాలను కంఠస్థం చేసారు. ప్రస్తుతం సాంప్రదాయకంగా కొనసా గుతున్న ఆచార వ్యవహారాలు ఛాందసంగా

మారి సామాజిక పురోగతికి అడ్డురాక మునుపే వాటిని గుర్తించి సమాజ శ్రేయస్సుకై వాటిని మాన టమో, మార్చటమో చేయటం బ్రాహ్మణుని లేదా ఆచార్యుని ప్రథమ కర్తవ్యం అన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో
# కనీస సదుపాయాలు కనుమరుగు

- ప్రచారం ప్రలోభాలతో ఓటర్లను లొంగదీసుకుంటున్న్ రాజకీయ పార్టీలు
- సెల్‌ఫోన్లతో పోలింగ్ కేంద్రాల్లోకి చొరబడుతున్న ఇతరులు
- చోద్యం చూస్తున్న అధికారులు, సిబ్బంది

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరంలో 2024 సార్వత్రిక ఎన్నికలు అనుకున్న సమయానికి అనగా సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం అయ్యాయి. ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలి అని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని

ముందే పేపర్ ప్రకటన లో తెలియజేసిన అధికారులు, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు కనీస అవసరాలైన అయిన నిలువ నీడ (టెంట్లు), త్రాగునీరు, బాత్రూం సదుపాయం కల్పించలేక పోయారని ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఓటింగ్ సమయంలో సెల్ ఫోన్ కలిగి వుండరాదనే నిబంధనలు తోసి రాజంటూ ఇతరులు యధేచ్ఛగా సెల్ ఫోన్లుతో వివిధ చిత్రాలు చిత్రి స్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసే వరకు ఓటరును వెంట తీసుకువచ్చి ప్రచారం, ఇతర తాయిలాలు తో వివిధ రాజకీయ పార్టీలు ప్రలోభ పెడుతున్నాను అధికారులు మౌనంగా వుంటున్నారు. ఇన్ని జరుగుతున్నాను చోడవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఏమి చేస్తున్నారని ఓటర్లు ప్రశ్నిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరియైన బందోబస్తు లేక లైన్లు క్రమం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర విడనాడి కనీస సదు పాయాలు మాట దేవుడెరుగు, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నారు. పోలింగ్ ప్రారంభ నుండి 11 గంటలు వరకు సుమారు 22.6 శాతం ఓట్లు పోయినట్లు చోడవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అనకాపల్లి ఆర్డీఓ చిన్ని కృష్ణ తెలియజేసారు.

# జిల్లాలో పోలింగ్ శాతం ఇలా నమోదైంది

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అనకాపల్లి జిల్లాలో పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 9 గంటలకు అనకాపల్లి 11.6, చోడవరం 7.92, మాడుగుల 11.7, నర్సీపట్నం 6.68, పాయకరావుపేట 6.97, ఎలమంచిలి 6.59, మొత్తం శాతం 8.58 నమోదైంది. ఉదయం 11 గంటలకు అనకాపల్లి 28.54, చోడవరం 22.67, మాడుగుల 21.00, నర్సీపట్నం 21.32, పాయకరావుపేట 11.61, ఎలమంచిలి 14.69 మొత్తం జిల్లా శాతం 19.11 నమోదైంది. మధ్యాహ్నం 1:00 గంటకు అనకాపల్లి 46.10, చోడవరం 39.48, మాడుగుల 35.00, నర్సీపట్నం40.80, పాయకరావుపేట 32.22, ఎలమంచిలి 34.18, జిల్లా శాతం 36.33 నమోదైంది. మూడు గంటలకు అనకాపల్లి 60.80, చోడవరం 52.76, మాడుగుల 56.80, నర్సీపట్నం 58.12, పాయకరావుపేట 49.79, ఎలమంచిలి 49.54 జిల్లా శాతం 53.45 నమోదైంది. నాలుగు గంటలకు అనకాపల్లి 65.40, చోడవరం 57.10, మాడుగుల 65.00, నర్సీపట్నం 60.15, పాయకరావుపేట 50.61, ఎలమంచిలి 50.44 జిల్లా శాతం 58.22

నమోదైంది. ఐదు గంటలకు అనకాపల్లి 76.00, చోడవరం 70.86, మాడుగుల 71.00, నర్సీపట్నం 66.01, పాయకరావుపేట 62.38, ఎలమంచిలి 67.98 జిల్లా శాతం 69.03 నమోదైంది. పోలింగ్ ముగింపు వివరాలు రావాల్సి ఉంది.

# పోలింగ్ కేంద్రాల్లో బి.జె.పి. టి.డి.పి. కూటమి అభ్యర్థులు ప్రచారం

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం వడ్దాది జడ్పీహెచ్ స్కూల్లో పోలింగ్ జరుగుతున్న 164, 165, 166, 167 కేంద్రాల వద్ద అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, చోడవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు ఎన్నికల ప్రచారం చేస్తున్నారని పలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. వాటితో బాటు వారిని కవరేజీ చేయడానికి కార్యకర్తలు సెల్ ఫోన్లు తో ఓటర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ.సి. నిబంధనలు వీరికి వర్తించదా అని ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.